ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

● నివాళులర్పించిన ఆయా సంఘాల నాయకులు

ఆదిలాబాద్: జై భవాని.. జై శివాజీ నినాదాలతో బుధవారం జిల్లా కేంద్రం హోరెత్తింది. శివాజీ జయంతిని పురస్కరించుకుని హిందూ వాహిని ఆధ్వర్యంలో గోపాలకృష్ణ మఠం నుంచి, యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామ్ లీలా మైదాన్ నుంచి బుధవారం వేరువేరుగా భారీ శోభాయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత చేసిన నృత్యం అలరించింది.

● ఛత్రపతి శివాజీ మహరాజ్ గొప్ప వీరుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. నాయకులు బోంస్లే దశరథ్ పటేల్, దత్తత్రే ద్రోణలే, రాజు షిండే, తనాజీ నిక్కం, గోవింద్ రావ్ సోమాసే, స్నేహల్, ఆనంద్ రావు పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న శివాజీ విగ్రహానికి శివసేన యూత్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లోక ప్రవీణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, శివసేన సభ్యులు రాజు, రోహిత్ షిండే, కార్తీక్, లఖన్, సాయి పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంతో పాటు తాడిహత్నూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, బీజేపీ మండలాధ్యక్షుడు రాథోడ్ భిక్షపతి, చాల్కుర్ ప్రకాష్, జ్ఞానోబా పుస్కర్, మహేందర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు హీరాపూర్, దనోరా(బి) గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దనోరా(బి) గ్రామంలో టైగర్ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో కళవతి బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. బాజీగిరి శ్రీనివాస్, జాదవ్ గోపాల్, కాత్లే పృథ్వీరాజ్, రాకేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు పోన్న, సోన్‌పెల్లి, జాకీర్‌గూడ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోన్న గ్రామానికి చెందిన శ్రీరామ్ సేన, శివాజీ సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుధాకర్, భానుదాస్, గోపాల్, శివాజీ, గజేంద్ర పాల్గొన్నారు.

నేరడిగొండ: హిందూవాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మానికి మారుపేరు, విజయానికి చిహ్నం, వీరుడనే పేరును సార్థకం చేసుకున్న యోధుడు శివాజీ అని కొనియాడారు.

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడప్ మారుతి, పాన్‌పట్టె సునీల్, లాండ్గే కైలాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంపూర్, పులిమడుగు, హస్నాపూర్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీచౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

బోథ్: బోథ్, సొనాల మండల కేంద్రాల్లో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బేల: మరాఠ సంక్షేమ సంఘం, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఏబీవీపీల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు చప్రాల, అవాల్‌పూర్ గ్రామాల్లో శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తలమడుగు: మండలంలోని దేవపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు., శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు.


ఆదిలాబాద్: నృత్యం చేస్తున్న యువతులు


సిరికొండ: రక్తదానం చేస్తున్న యువకులు


తాంసిలో..


నార్నూర్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


ఇంద్రవెల్లి: రక్తదానం చేస్తున్న యువకులు


నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు


ఇచ్చోడ: జయంతిలో పాల్గొన్న గ్రామస్తులు

రెండు బైక్‌లు ఢీకొని నలుగురికి గాయాలు

ఇంద్రవెల్లి: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయలైన ఘటన బుధవారం రాత్రి మండలంలోని ముత్నూర్ సమీపంలోని ప్రధాన రహదారిపై జరిగింది. ప్రత్యేక సాక్షులు, 108 పైలెట్ రాజేశ్వర్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కేస్లాగూడ గ్రామానికి చెందిన మడవి రాంషావ్ తన కొడుకు మడావి బల్లుతో కలిసి బుధవారం ముత్నూర్ గ్రామంలో ఉన్న వారసంతకు వెళ్లి, తిరిగి వస్తున్నాడు. ఆదిలాబాద్‌కు బైక్‌పై వెళ్తున్న ఉట్నూర్ మండలంలోని బోయవాడకు చెందిన సీను, నాగన్నల ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. మడావి రాంషావ్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేసినట్లు తెలిపారు.

అడవి పందిదాడిలో రైతుకు గాయాలు

నార్నూర్: అడవి పంది దాడిలో గిరిజన రైతుకు గాయాలయ్యాయి. గాదిగూడ మండలం పొనూర్ లోద్దగూడకు గిరిజన రైతు కొడప జంగు బుధవారం పొలంలో పత్తి కట్టెలు తీస్తుండగా అడవి పంది దాడి చేసి గాయపర్చింది. బాధిత గిరిజన రైతుకు అటవీ అధికారులు ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు ప్రైవెట్ ఆస్పత్రిలో వైద్యం చేయించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

108లో ప్రసవం

ఇంద్రవెల్లి: సిరికొండ మండలం కన్నాపూర్ గ్రా మానికి చెందిన సిడాం విజ్జుబాయి అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంసభ్యులు వెంటనే 108కి సమాచారం అందించా రు. వెంటనే 108 అంబులెన్స్ పైలెట్ కారం రాజేశ్వర్, ఈఎంటీ రాథోడ్ క్రిష్ణలు కన్నాపూర్ గ్రామానికి చేరుకొని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిస్తుండగా గుడిహత్నూర్ సమీపంలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి పురుడు పోశారు. విజ్జుబాయి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు.

ఆర్థిక సాయం

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన దేవరాజ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా బీద పరిస్థితుల్లో ఉన్న ఆయన కుటుంబానికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు బుధవారం చేయూతనందించారు. రూ. 1,51,121లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించాలి’

కైలాస్‌నగర్: ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినీ రెడ్డి అన్నారు. బుధవారం కైలాస్‌నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ప్రగతి కోసం, ప్రజల కోసం వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానీ నరేంద్రమోదీ పని చేస్తురన్నారు. బీజేపీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు సలేంద్ర శివయ్య, గందే విజయ్ కుమార్, అల్లూరి నారాయణరెడ్డి, చింతలపల్లి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

బోథ్: బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య, గ్రాడ్యుయేషన్ అభ్యర్థి అంజిరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. బుధవారం సొనాల మండల కేంద్రంలో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కచ్చకాయల హరీశ్, శ్రీకాంత్, పోతన్న, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీగా గెలిపించాలని మండల అధ్యక్షుడు అశోక్ కోరారు. బుధవారం మండలంలోని నిపాని, పిప్పల్‌కోటి, భీంపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంజయ్, విజయ్, వెంకటేశ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుహాసినీరెడ్డి

కార్యకర్తలతో ఎంపీ సమావేశం

ఉట్నూర్‌రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. బుధవారం ఉట్నూర్ పట్టన కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండేరి రమేశ జగన్, శేషరావు, లింగాగౌడ్, కిరణ్, హరిప్రసాద్, శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేశ్

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

తలమడుగు: ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని రుయ్యాడి గ్రామంలో తాంసి, తలమడుగు, భీంపూర్, మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అబద్ధాలను ప్రజలకు చేరవేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ కార్యకర్త నిద్రలేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, కల్యాణలక్ష్మి రాజేశ్వర్, కొదాల నారాయణ, బాబన్న, రాకేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆడే గజేందర్

ఆహారాన్ని, రైతులను గౌరవించాలి

ఉట్నూర్‌రూరల్: తినే ఆహారాన్ని, రైతులను ప్రతిఒక్కరూ గౌరవించాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్‌కుమార్ అన్నారు. ఉజ్వల భారతదేశం కోసం ప్రధానమంత్రి పాఠశాలలు (పీఎంశ్రీ)కార్యక్రమంలో భాగంగా అధికారులు విద్యార్థుల కోసం క్షేత్ర పర్యటనలు (ఫీల్డ్ ట్రిప్స్)కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం గుడిహత్నూర్ మండలంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాల, ఉన్నత పాఠశాల, యాపల్‌గూడ విద్యార్థులు ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఉద్యాన నర్సరీని సందర్శించారు. వీరికి ప్రాజెక్టు ఉద్యాన అధికారి వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించారు. రోజు వారి ఆహారంలో పండ్లు కూరగాయల పాత్ర చాలా ప్రాముఖ్యమైదన్నారు. మామిడి, జామ, నిమ్మ, మునగ, సపోటా తోటల్లో తిరుగుతూ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అధికారి

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న రాజు

బేల: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో భవన కార్మికుల మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. త్వరలోనే భవన నిర్మాణ కార్మికుల మహాసభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వామి, సభ్యులు ఇబ్రహీం, ఫరూక్, షరీఫ్, రూపేష్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

ఇంద్రవెల్లి: మండలంలోని శంకర్‌గూడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, దుబ్బగూడ గ్రామానికి చెందిన పంద్ర లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. విషయం తెలుసుకున్న హైమన్‌డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్వ సంతోష్ బుధవారం దుబ్బగూడ గ్రామానికి సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

సేవాలాల్ జయంతి విజయవంతం చేయండి

నార్నూర్: జిల్లా కేంద్రంలో ఈనెల 24న నిర్వహించే బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఎంపల్లి గ్రామంలో సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహణపై ప్రచారం చేశారు. ప్రతీ తండా నుంచి బంజారా గిరిజనులు భారీగా తరలిరావాలని కోరారు. ఆడే సురేశ్, ఆడే డిగాంబర్, రాథోడ్ సీకేందర్, చౌహాన్ యశ్వంత్‌రావు, కైలాస్‌నాయక్, రాథోడ్ దిలీప్ పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవంలో పాల్గొన్న భక్తులు

తలమడుగు: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. వేద పండితుల మంత్రచ్ఛరణల మధ్య హోమం, పూర్ణహుతి, చక్రస్నానం, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం కల్యాణ అనంతరం శ్రీనివాసుని రథోత్సవం నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా పాటలు పాడుతూ, కోలాలతో నృత్యం చేస్తూ.. భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. సంజీవ్‌రావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అడే గజేందర్, కాటిపెల్లి వసంత్ రెడ్డి, పిడిగు సంజీవ్‌రెడ్డి, గోక గణేశ్‌రెడ్డి, మానిష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హీరాసుక జయంతి విజయవంతం చేయండి

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఆదివాసీనగర్‌లో ఈనెల 25న నిర్వహించనున్న హీరాసుక జయంతిని విజయవంతం చేయాలని ప్రధాన్ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయికే సుదర్శన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జయంతి స్థల పరిశీలిన చేసి మాట్లాడారు. ఇచ్చోడలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాన్ సమాజ్ సభ్యులు, నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు., సమావేశంలో బోథ్ డివిజన్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉయికే బలిరాం, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: పర్ధాన్ కులస్తుల ఆరాధ్య దైవమైన హీరాసుక జయంతిని ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెస్రం శంకర్, పూసం ఆనంద్‌రావులు పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాజరి షాకు బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. పట్టణంలోని రాంలీలా మైదానంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్రం అనసూయ, సిడం రవి, సెడ్మకి సుభాష్, గెడం మాధవ్, విఠల్, మడావి దిగంబర్, సత్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

బేల: మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని కరోని(బి) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 34 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి ఇక్కట్లు పడుతుండడంతో బుధవారం విద్యార్థులకు ప్లేట్లను యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి తరఫున అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయికుమార్, ఉపాధ్యాయుడు రవీందర్, స్వప్నిల్, రాజు, ఈశ్వర్, గోద్రు పటేల్, ఈస్రు, తోడసం గోవింద్‌రావు, సురేశ్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్: సోషల్ మీడియా మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రఘు గణపతి అన్నారు. బుధవారం కళాశాలలో సోషల్ మీడియా మార్కెటింగ్ 30 రోజుల సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. మార్కెటింగ్ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ కె.చంద్రకాంత్, లెక్చరర్లు సౌజన్య, కార్తీక్, కునాల్, గజానంద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రఘు గణపతి

క్లుప్తంగా

విద్యుత్ సౌకర్యం కల్పించాలని ధర్నా


ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ రూరల్ మండలం నిషాన్‌ఘాట్‌లోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించా లని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఎస్ఈ జేఆర్ చౌహాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేవిదాస్, మెస్రం భాస్కర్, కట్ట చంద్రమౌళి, గేడం కేశవ్, గేడం పాచ్చిరాం, కట్ట క్రిష్ణ స్వామి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం


యోగాసనాలు వేస్తున్న మహిళలు

కైలాస్‌నగర్: నిత్యం యోగాతో ఆరోగ్యంగా ఉండవచ్చని యోగా గురువు సంజయ్ బాశెట్టివార్ అన్నారు. ఆదిలాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌లో మహిళలకు ప్రత్యేకంగా అందిస్తున్న యోగా శిక్షణ తరగతులు 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం శిక్షణ ఇస్తున్న గురువులకు సన్మానించారు. కార్యక్రమానికి విఠల్ రెడ్డి, నాగేశ్వరరావు, రమేశ్ ఉదారి, జనగం దివాకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు సుజాత, అర్చన యోగాసానాలు వేసి అబ్బురపరిచారు. ప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో ఒత్తిడి పెరిగి మానసిక ప్రశాతంత లభించడం లేదన్నారు. కార్యక్రమంలో సారిక, వనిత, లత, సునంద, పుష్ప, స్వప్న పాల్గొన్నారు.

కళాజాత ప్రదర్శన

సిరికొండ: మండలంలోని రిమ్మ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం కళాజాత నిర్వహించారు. మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శివరాం, పెందుర్ అమృత్‌రావు, మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, బూర్ల శంకరయ్య, సాహెబ్‌రావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లాలోని ప్రభుత్వ మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 9, 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా దళితాభివృద్ధి శాఖ అధికారిణి సు నీత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వే తనాల ప్రతిపాదనలు సంబంధిత పాఠశాలల ప్ర ధానోపాధ్యాయులు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యాయంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసి మార్చి 31లోగా అందజేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 2.50 లక్షలకు మించకుండ ఉండాలన్నారు. బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో అనుసంధానం ఉండాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 3,500 మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బోథ్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. ఆయన వెంట ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఉన్నారు.